T.C : 037

013/DM/21

| Register Number | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|

## DEPARTMENTAL EXAMINATIONS

## TRANSLATION TEST — SECOND PAPER — TRANSLATION OF NEWS REPORT IN TELUGU TO ENGLISH

(Without Books)

Maximum Time : 2.30 hours — Maximum Marks : 100

**Answer ALL questions.** **(5 × 20 = 100)**

**Translate into English.**

1. ### నేటి యాంత్రిక జీవితం

నాగరికత మానవుని వివిధ పరికరాలకు బానిసగా చేస్తుంది. ఒకప్పుడు అతికఠినమైన మాంసాన్ని కూడా మనిషి పళ్ళతో చీల్చేవాడు. అప్పుడు మనిషి పంటి సమస్యతో బాధపడలేదు. నేడు ఆధునిక వంట విధానం, కత్తులు, ఫోర్కులు పళ్ళకు శ్రమ లేకుండా చేస్తున్నాయి. అందుకే తరచుగా దంతవైద్యుడి వద్దకు వెళ్ళే అవసరం ఏర్పడుతుంది. ఆధునిక మహిళకు రొట్టే చేయడం కాని, ఆహారం సిద్ధం చేయడం కాని రావడం లేదు. చివరకు ఈ రోజున పనివాడు కూడా యంత్రాలపై ఆధారపడుతున్నాడు. టైపురైటర్‌లు చేతిరాతను పాతకాలపు అలవాటుగా మార్చాయి. మోటారు వాహనాలు ఆహ్లాదరకమైన నడకను మరిపించాయి. చదివే అలవాటు ప్రమాణాల పతనాన్ని సుస్పష్టం చేస్తున్నాయి. ఆధునిక రచనలు కాలక్షేపానికే కాని మేధస్సుకు ఏ మాత్రం పనికి రావడం లేదు. ఇక నేటి మానవుడు ఆటలలో కూడా తేలిక పద్ధతులనే ఎదురుచూస్తున్నాడు. ప్రజలు ఏ రకమైన సమస్యనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా లేరు. తమ క్షేమం ఇతరుల బాధ్యతగా భావిస్తున్నారు. పాతకాలపు ఆది మానవులకు ఇతరులపై ఇంతగా ఆధారపడే బలహీనత లేదు. అందుకే వారు సుదీర్ఘ, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపారు. ఆధునిక మానవుడు ప్రకృతి కఠినత్వానికి అధిపతి అనే విషయాన్ని మరిచిపోతున్నాడు. ప్రకృతి మనిషికి ఎన్నోరకాల సామర్థ్యాలను ఇచ్చింది. మనిషి వాటిని వినియోగించుకోకపోతే ప్రకృతి ఆ శక్తులన్నింటిని, వెనుకకు తీసుకుంటుంది. అప్పుడు మనకు కనిపించేది నడవలేని, నమలలేని, చదవలేని, రాయలేని, ఆడలేని మనిషి. ఆలోచించడానికే భయమేసే దృశ్యం! అందుకే మేల్కొందాం. ప్రకృతి ప్రసాదించిన శక్తిని ఉపయోగించటం మొదలుపెడదాం.

[Turn over

2. ## నీటి పారుదల సమస్యలు

ఈనాడు భారతదేశంలో ప్రతిరాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల్లో నీటి సమస్య ప్రధానమైనది. మానవులకు ఆహారం కంటే కూడా త్రాగునీరు ముఖ్యం. పంటలు పండించడానికి నీటిపారుదల ముఖ్యం. సాగునీరు సరిపడ లభ్యం కాకపోతే కరువులు సంభవిస్తాయి. కొన్ని నదులలో వర్షాకాలంలో అధికంగా వరదలు వచ్చినా నీరు అంతా సరియైన ఆనకట్టలు లేక సముద్రం పాలవుతోంది. వర్షాలు లేకపోవడం వల్లా, వర్షం నీరు భూగర్భంలో ఇంకకపోవడం వల్లా భూగర్భజలాలు సహితం అడుగంటిపోతున్నాయి. అందువల్ల బోర్లు వేసినా, నీరు దొరకడం లేదు. సరిపడ నీరు లభించకపోవడం వల్ల దేశంలో తిండి గింజలకూ, త్రాగునీటికి కరువు వస్తోంది.

భారతదేశములో గంగా, బ్రహ్మపుత్ర, సింధు, కృష్ణా, గోదావరి, కావేరి, తుంగభద్ర వంటి నదులు ఉన్నాయి. ప్రభుత్వం పూర్వమే ఆ నదులపై చాలా ఆనకట్టలను నిర్మించాయి. ముఖ్యంగా కృష్ణానదిపై మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెక్కు ప్రాజెక్టులున్నాయి. ఇతర రాష్ట్రాలు విరివిగా ఆనకట్టలు కట్టడంలో, కృష్ణా జలాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉపయోగించుకోవడానికి వీలు కావట్లేదు. సరిపడ నీరు లేకపోవడంతో జల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయలేకపోతున్నారు.

పంటలు పండించడానికి తగినంత నీరు లేకపోవడంతో, రైతులు, పెట్టిన పెట్టుబడులు కూడా రాక, వారు అప్పుల పాలయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులు త్రాగునీటి కోసం ప్రజలు మైళ్ళ కొద్దీ దూరం నడచివెళ్ళి తెచ్చుకోవలసి వస్తోంది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నీటిని సేకరించే విధానాన్ని అమలుపరచవలసిందిగా సలహాలను అందించాయి. దేశంలోని నదులను ఏకం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధపడాలి. ఉప్పునీటిని త్రాగునీరుగా మార్చాలి. క్షామం మాసిపోవాలి.

3. ## భగత్ సింగ్

షహీద్ భగత్ సింగ్ అని పిలవబడే భగత్‌సింగ్ ఒక స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటీష్ వారిపై జరిగిన పోరాటంలో సంస్కరణలు తీసుకురావటానికి మడమ తిప్పని భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రభావశీలురైన విప్లవకారులలో ఒకడు. అతను 1907 సెప్టెంబర్ 28వ పంజాబ్‌లోని సిక్కు కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి మరియు పినతండ్రులు సహా అతని కుటుంబ సభ్యులలో చాలా మంది భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. ఆ సమయంలో అతని కుటుంబంలో సంభవించిన కొన్ని సంఘటనలు అతనికి చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య పోరాటంలో ప్రవేశించడానికి ఒక ప్రేరణగా చెప్పవచ్చు. యుక్త వయసులో, అతను యూరోపియన్ విప్లవాత్మక ఉద్యమాల గురించి అధ్యయనం చేశాడు. అరాచక మరియు మార్క్సిస్ట్ సిద్ధాంతాల వైపుకు తీసుకువెళ్లాడు. అతను వెంటనే విప్లవ కార్యక్రమాలలో చేరాడు మరియు ఎంతో మందిని ఈ కార్యక్రమాలలో చేరడానికి ప్రోత్సహించే వారిలో చురుకైన పాత్ర పోషించాడు.

స్వాతంత్ర్య సమరయోధుడైన లాలా లజపతిరాయ్ చంపబడటం అతని జీవితంలో ఒక మలుపు అని చెప్పవచ్చు. ఈ అన్యాయాన్ని భగత్ సింగ్ తట్టుకోలేక, ప్రతీకారం తీర్చుకోవాలని అనుకున్నాడు. అతను బ్రిటీష్ అధికారి జాన్ సాండర్స్ హత్యకుకు మరియు సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ బాంబు దాడికి ప్రణాళిక చేశాడు.

ఈ సంఘటన జరిగిన తరువాత అతను స్వయంగా లొంగిపోయాడు. చివరకు బ్రిటీష్ ప్రభుత్వం అతనిని ఉరి తీసింది. భగత్‌సింగ్ వీరోచిత చర్యలు భారత యువజనులకు ప్రేరణగా చెప్పవచ్చు.

4. ## గాలిమర

'ఎనిమల్ ఫామ్'లో గాలిమరది ప్రాధాన్యతగల పాత్ర. చాలా ప్రముఖ సంగటనలకు ఇది కేంద్రబిందువు. దీనిని మొదట స్నోబాల్ ప్రతిపాదిస్తాడు. దాని నిర్మాణానికి అవసరమైన అన్ని వివరాలను సేకరిస్తాడు. పటాలను గీస్తాడు. దానితో విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చు అంటాడు. అది ఫామ్‌లో వెలుతురును, యంత్రాలు నడపడానికి శక్తిని ఇస్తుంది అంటాడు. జంతువులు అమిత ఆనందాన్ని పొందుతాయి. నెపోలియన్ తన ఆధిపత్యానికి ప్రమాదం ఉందని గమనిస్తాడు. తన రక్షక కుక్కల బృందానికి స్నోబాల్‌ను వేటాడమని ఆజ్ఞాపిస్తాడు. ఈ విధంగా స్నోబాల్ బహిష్కరణకు గాలిమర ఒక సాకు అవుతుంది.

తరువాత గాలిమరను నిర్మించమని నెపోలియన్ ఆజ్ఞాపిస్తాడు. నిజానికి అది తన స్వంత ఆలోచన అని వారికి చెబుతాడు. జంతువులన్నీ బాగా శ్రమిస్తాయి. కొన్ని నెలలలో సగం నిర్మాణం పూర్తి చేస్తాయి. నవంబరు తుఫానులలో ఒక రాత్రి వేళ గాలిమర కూలిపోతుంది. నెపోలియన్ అది స్నోబాల్ పని అని ప్రకటిస్తాడు. స్నోబాల్ ప్రతిష్ఠ పూర్తిగా దెబ్బతింటుంది.

ఫ్రెడరిక్ ఒకసారి ఎనిమల్ ఫామ్‌పై దాడిచేస్తాడు. జంతువులు దాదాపుగా ఓడిపోతాయి. ఫ్రెడరిక్ మనుషులు పునర్నిర్మించబడిన గాలిమరను పేల్చివేస్తారు. గాలిమర నాశనం జంతువులలో ధైర్యాన్ని, బలాన్ని నింపుతుంది. అవి ఫ్రెడరిక్ మనుషుల పైకి తమ సర్వశక్తితో దుముకుతాయి. తమ ఫామ్‌ను తిరిగి పొందటంలో విజయవంతమవుతాయి. మూడవసారి గాలిమరను నిర్మించటానికి జంతువులు సిద్ధమవుతాయి. నెపోలియన్ గాలిమర అంశాన్ని జంతువులను తన అదుపులో ఉంచుకోవటానికి వాడుకుంటాడు. ఈ విధంగా గాలిమర నెపోలియన్ చేతులలో ఒక చక్కని ఆయుధం అవుతుంది.

5. ## టీకాలే రక్షక కవచాలు

భారతంలో లక్షలాది పిల్లలకు బదిరత్వం ఎదురౌతుంది. వ్యాధినిరోధక టీకాల ఉచిత పంపిణీ కార్యక్రమం దశాబ్దాలుగా అమలవుతున్నా నేటికి అది 30% చిన్నారులకు చేరకపోవడమే విషాదం. తత్ఫలితంగా నివారించదగ్గ వ్యాధుల పాలుబడి ఏటా లక్షల మంది పిల్లలు అయిదో పుట్టిన రోజు లోపే కనుమూస్తున్నారని సర్కారీ నివేదికలే చాటుతున్నాయి. ప్రాణాంతక తట్టు వ్యాధి దేశీయంగా 2000 సంవత్సరంలో అయిదున్నర లక్షల మందిని కబళించింది. తట్టు రహిత ప్రపంచం అన్న స్వప్నాన్ని సాకారం చెయ్యాలంటే పాలక శ్రేణి మరెంతగానో పరిశ్రమించాల్సి ఉంటుంది.

మోదీ ప్రభుత్వం మొన్న ఫిబ్రవరిలో తొమ్మిది నెలల నుండి 15 ఏళ్ళ లోపు ఉన్నా 40 కోట్ల మంది పిల్లలను లక్షించి మేజిల్స్ రుబెల్లా వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలతోపాటు యునిసెఫ్, గేట్స్ ఫౌండేషన్ వంటి వాటి తోడ్పాటుతో సత్ఫలితాలు సాధిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది.

72 రకాల నిమోనియా కారక బ్యాక్టీరియాను నిర్మూలించేలా శక్తివంతమైన టీకాను అమెరికా నిపుణులు అభివృద్ధి చేశారంటున్న వార్తాకథనాలు భవిష్యత్తుపై కొత్త ఆశల రేకెత్తిస్తున్న టీకాల కార్యక్రమంలో లోపిస్తున్న సార్వత్రికత లక్షలాది తల్లులకు కడుపు కోతను మిగులుస్తోంది. భావితరాల్ని బ్రతికించుకోవాలన్న స్థిర సంకల్పం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలి.

---